


# కెరటం న్యూస్

( సామాన్యుడి ఆయుధం )




Published from.. Hyderabad, Khammam, Warangal, Nalgonda

సంపుటి : 04 సంచిక : 260 | గురువారం 16- అక్టోబర్ 2025 | ఎడిటర్ : వనం నాగయ్య | పేజీలు : 4 ఫోన్ : 9441877695

# రిజర్వేషన్లు కేవలం రాజకీయాల్లోనే కాదు అన్ని కేటగిరీలలో ఉండాలి

- పార్లమెంట్ లో చేయాల్సిన పనిని శాసనసభలో బీఆర్ఎస్ చేస్తుంది
- రేవంత్ రెడ్డి నాయకత్వం లో బీసీలకు న్యాయం జరగదు
- బిసి రిజర్వేషన్ లపై కాంగ్రెస్ ఐదు రకాలుగా మాట్లాడు తున్నారు
- 42 శాతం వాటా పొలిటికల్ రిజర్వేషన్ల వరకు మాత్రమే కాదు



**న్యూస్ డెస్క్, 15 అక్టోబర్ (కెరటం న్యూస్):** పార్లమెంట్ లో చేయాల్సిన పనిని శాసన సభలో బీఆర్ఎస్ చేస్తుందన్నారు వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్. స్థానిక సంస్థల ఎన్నికల్లో వెనుకబడిన తరగతుల (బీసీ) రిజర్వేషన్ల నిర్వహణ విషయంలో తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) నాయకుడు కె.టి.రామారావు (కేటీఆర్) విమర్శించారు.

కాంగ్రెస్ నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వ చర్యలు ఉద్దేశపూర్వకంగా మోసపూరితమైనవి మరియు చట్టబద్ధంగా చెల్లనివి అని, మరియు వారు ఇప్పుడు పాలించడానికి బదులుగా ఈ అంశంపై ప్రచారం చేస్తున్నారని ఆయన మండిపడ్డారు.

జూబ్లీహిల్స్ బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత గోపీనాథ్ నామినేషన్ కోసం బయల్దేరారు. నామినేషన్ వేయడానికి వెళ్లేముందు తెలంగాణ భవన్‌లో కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. రేవంత్ రెడ్డి నాయకత్వం లో బిసి లకు న్యాయం జరగదన్నారు కేటీఆర్. 42 శాతం వాటా పొలిటికల్ రిజర్వేషన్ల వరకు మాత్రమే కాదు..కాంట్రాక్టు లలో కూడా బిసి లకు రిజర్వేషన్లు ఇవ్వాలని కొట్లాడాలి. కాంగ్రెస్ చేతిలో ఉన్న రిజర్వేషన్లు ఎందుకు ఇవ్వడం లేదన్నారాయన. మోడీ, కాంగ్రెస్ ఇద్దరు కలిస్తే చాయ్ తాగే లోపు రిజర్వేషన్లు అవుతాయి.

జూబ్లీహిల్స్‌లో జరుగుతున్న ఎన్నిక పార్టీల మధ్య జరిగే ఎన్నిక కాదు.. పదేండ్ల అభివృద్ధి పాలనకు, రెండేండ్ల అరాచక పాలనకి మధ్య జరుగుతున్న ఎన్నిక అని అన్నారు. పదేళ్ల రైతుబంధు పాలనకు, రెండు సంవత్సరాల రాక్షస పాలనకి మధ్య జరుగుతున్న ఎన్నిక అని చెప్పారు. జూబ్లీహిల్స్‌లో ఆడబిడ్డ గెలుపు కోసం రాష్ట్రంలోని కోటి 67 లక్షల మంది ఆడబిడ్డలు ఎదురుచూస్తున్నారు. ఈమె గెలుపుతోనైనా ప్రభుత్వం ఆడబిడ్డలకు ఇచ్చిన హామీ మేరకు నెలకు రూ.2500 ఇస్తుందని ఆశిస్తున్నారని అన్నారు.

రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి, తర్వాత మోసపోయిన యువతీ యువకులు సునీత గెలుపు కోసం ఎదురు చూస్తున్నారు. ఇండ్లు కోల్పోయిన హైడ్రా బాధితులు ఎదురుచూస్తున్నారు. కాంగ్రెస్ చేతిలో మోసపోయిన మైనార్టీలకు ఈ ఎన్నిక ఒక అవకాశంగా భావిస్తున్నారని అన్నారు. మరోసారి రాష్ట్రంలో గులాబీ పార్టీ జైత్రయాత్ర జూబ్లీహిల్స్ నుంచే ప్రారంభం కాబోతున్నదని ధీమా వ్యక్తం చేశారు. అన్ని వర్గాల మద్దతుతో, అండతో బీఆర్ఎస్ అభ్యర్థి సునీత ఘన విజయం సాధించబోతున్నదని జోస్యం చెప్పారు.

## జూబ్లీహిల్స్ ఓట్ల చోరీపై కేటీఆర్ వ్యాఖ్యలు హాస్యాస్పదం



**న్యూస్ డెస్క్, 15 అక్టోబర్ (కెరటం న్యూస్):** రాష్ట్రంలో దొంగఓట్లు తెచ్చిందే బీఆర్ఎస్ అని అర్వింద్ ఆరోపించారు బీజేపీ ఎంపీ ధర్మపురి అర్వింద్. జూబ్లీ హిల్స్ ఉప ఎన్నికల టైంలో సింపథి రాజకీయాలపై ఆయన సంచలన వ్యాఖ్యలు చేశారు. జూబ్లీహిల్స్ క్లబ్స్, పబ్స్ కు డ్రగ్స్ సరఫరా ఎవరి కనుసన్నుల్లో నడిచింది? ఆ లోకల్ నాయకుడు ఎవరు అని ప్రశ్నించారు. దీనికి కేటీఆర్ సమాధానం చెప్పాలన్నారు. సింపతి చూపాల్సింది ఎవరికి డ్రగ్స్ సరఫరా చేసిన వాళ్లకా? లేక డ్రగ్స్ బాధితులకా అని అర్వింద్ ప్రశ్నిచారు.


## కాళేశ్వరం పేరుతో రూ.లక్షల కోట్లు బూడిద పాలు చేశారు -ఉత్తమ్



**న్యూస్ డెస్క్, 15 అక్టోబర్ (కెరటం న్యూస్):** ప్రభుత్వంపై ప్రతిపక్షం బురదజల్లే ప్రయత్నం చేస్తోందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి విమర్శించారు. కృష్ణా, గోదావరి జలాలపై ప్రభుత్వం స్పష్టమైన వైఖరితో ఉందని, నదీజలాల్లో తెలంగాణకు 70 శాతం వాటాపై వాదనలు వినిపించామన్నారు.ఇవాళ సూర్యాపేట జిల్లాలో మీడియాతో మాట్లాడిన ఆయన.. రాష్ట్ర జల హక్కుల విషయంలో రాజీలేని పోరాటం చేస్తున్నామని చెప్పారు.

## ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు కొత్త తిప్పలు..

### వారి ఖాతాల్లో మాత్రమే డబ్బులు జమ



**న్యూస్ డెస్క్, 15 అక్టోబర్ (కెరటం న్యూస్):** ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు కొత్త సమస్యలు ఎదురవుతున్నాయి. మరీ ముఖ్యంగా బ్యాంకు ఖాతాల విషయంలో గందరగోళం నెలకొని.. నిధులు జమ కావడం లేదు. సాంకేతిక సమస్యల వల్ల ఈ సమస్యలు తలెత్తుతున్నాయి అంటున్నారు అధికారులు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల డబ్బులు లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో జమ కావడంలో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. యాప్‌లో నమోదు చేసిన బ్యాంకు ఖాతాల్లో కాకుండా, ఈ-కేవైసీ పూర్తయిన బ్యాంక్ అకౌంట్లలోనే డబ్బులు జమ అవుతుండటంతో లబ్ధిదారులు గందరగోళానికి గురవుతున్నారు.

## మంత్రి కొండా సురేఖ ఓఎస్డీ తొలగింపు..

### తీవ్ర ఆరోపణలతో రేవంత్ సర్కార్ చర్యలు

### ఓఎస్డీ అరాచకం భరించలేక టెర్మినేట్ చేసిన ప్రభుత్వం



## ధర లేక కన్నీరు తెప్పిస్తున్న ఉల్లి..

### రూ. 2 లక్షల పెట్టుబడికి రూ.21 వేల ఆదాయం




**న్యూస్ డెస్క్, 15 అక్టోబర్ (కెరటం న్యూస్):** దేశంలో ఉల్లి ధరలు కొండెక్కితే వినియోగదారులు ఆందోళన చెందుతారు. కానీ.. ధరలు దారుణంగా పడిపోతే ఆరుగాలం కష్టపడ్డ రైతుల దీనగాథలు తెరపైకి వస్తాయి. సరిగ్గా అలాంటి విషాదమే జోగులాంబ గద్వాల జిల్లా రాజోలి మండల కేంద్రంలో చోటుచేసుకుంది. మార్కెట్‌లో డిమాండ్ ఉండే.. ఉల్లిపంటను సాగు చేసినా గిట్టుబాటు ధర లేక ఓ రైతు తన పెట్టుబడి మొత్తాన్ని కోల్పోయి చివరికి పంటను పొలంలోనే ప్రజలకు ఉచితంగా పంపిణీ చేయాల్సి వచ్చింది.

రాజోలి గ్రామానికి చెందిన రైతు శేఖర్ రెండెకరాల భూమిని కౌలుకు తీసుకుని ఉల్లి పంట సాగు చేశారు. దీనికోసం ఆయన సుమారు రూ. 2 లక్షలు పెట్టుబడి పెట్టారు. 70 క్వింటాళ్ల దిగుబడి వస్తుందని.. మంచి లాభం వస్తుందని శేఖర్ ఆశించారు. కానీ పంట కోత సమయానికి మార్కెట్‌లో పరిస్థితులు తలకిందులయ్యాయి.

## రీజినల్ రింగ్ రోడ్డు ఉత్తర భాగానికి గ్రీన్ సిగ్నల్..

### త్వరలోనే టెండర్లు, నవంబర్‌లో పనులు ప్రారంభం


- రీజనల్ రింగు రోడ్డు ఉత్తర భాగంలో కీలక పురోగతి
- ఎన్‌హెచ్ఏఐ పీఏటీఎస్‌సీ ఆమోదం
- నవంబరులో టెండర్లు.. త్వరలోనే పనులు ప్రారంభం



**న్యూస్ డెస్క్, 15 అక్టోబర్ (కెరటం న్యూస్):** రీజినల్ రింగ్ రోడ్ ( ఆర్ఆర్ఆర్ ) ఉత్తర భాగానికి సంబంధించి కీలక అప్డేట్ వచ్చింది. ఎన్‌హెచ్ఏఐ (నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా)కు సంబంధించిన పీఏటీఎస్‌సీఓ (ప్రాజెక్ట్ అప్రైజల్ అండ్ టెక్నికల్ స్క్రూటినీ కమిటీ) ఆర్ఆర్ఆర్ ఉత్తర భాగానికి ఆమోద ముద్ర వేసింది. ఆర్ఆర్ఆర్ ప్రాజెక్టులో ఇది కీలక పరిణామం అని చెప్పుకొచ్చు. కారణం.. పీఏటీఎస్‌సీ.. దేశంలో ప్రధాన జాతీయ రహదారి ప్రాజెక్టులకు సంబంధించిన టెక్నికల్, ఆర్థిక సంబంధమైన సాధ్యాసాధ్యాలను అంచనా వేస్తుంది. ప్రాజెక్టులను పూర్తి స్థాయిలో పరిశీలించి.. వాటిలోని లోపాలను తెలియజేసి.. వాటిని సరిదిద్దుకున్న తర్వాత ఆమోద ముద్ర వేస్తుంది. తాజాగా ఆర్ఆర్ఆర్ ఉత్తర భాగానికి సంబంధించి ఇవన్నీ పూర్తి కావడంతో.. పీఏటీఎస్‌సీ ఆమోద ముద్ర వేసింది.

## లిక్కర్ షాపుల వద్ద కొత్త రూల్స్..

### ఇవి పాటించక తప్పదు..



## బీసీ రిజర్వేషన్లపై తెలంగాణ సర్కార్ ఎస్ఎల్పీ..

## నేడు సుప్రీంకోర్టులో విచారణ




**న్యూస్ డెస్క్, 15 అక్టోబర్ (కెరటం న్యూస్):** స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్ల వ్యవహారంపై తెలంగాణ సర్కార్ దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ను ఆశ్రయించిన విషయం తెలిసిందే. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ప్రభుత్వం జారీ చేసిన జీవో 9పై తెలంగాణ హైకోర్టు స్టే విధిస్తూ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. అయితే, ఇటీవల హైకోర్టు తీర్పును సవాలు చేస్తూ రేవంత్ సర్కార్ సుప్రీం కోర్టులో స్పెషల్ లీవ్ పిటిషన్ దాఖలు చేసింది.

## బ్లాక్ మెయిల్ రాజకీయాలకు నేను లొంగను..

### తన అల్లుడి అంశంపై స్పందించిన మంత్రి జూపల్లి



**న్యూస్ డెస్క్, 15 అక్టోబర్ (కెరటం న్యూస్):** బ్లాక్ మెయిల్ రాజకీయాలకు నేను లొంగనని, తప్పుడు వార్తలు, ఆరోపణలపై స్పందించాల్సిన అవసరం లేదని మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. ఇవాళ మీడియాతో చిట్ చాట్ నిర్వహించిన జూపల్లి తన మేనల్లుడు సతీశ్ రావు కనపర్తి ఆర్గానిక్ చైన్ స్టోర్స్ విషయంలో వచ్చిన ఆరోపణపై స్పందించారు. కుట్రపూరిత ఆరోపణల వల్ల నాకు ఎలాంటి ఇబ్బంది లేదని తప్పు ఒప్పులు అందరి దగ్గర జరుగుతాయి. ఏదైనా తప్పు జరిగితే సరిదిద్దుకుంటారన్నారు. లిక్కర్ టెండర్లు చివరి మూడు రోజుల్లో భారీ సంఖ్యలో వస్తాయని గతసారి చివరి మూడు రోజుల్లో 96వేల టెండర్లు పడ్డాయన్నారు.

## ఆఫ్ఘాన్-పాక్‌ల మధ్య తీవ్ర ఉద్రిక్తత..

### సాధారణ పౌరులపై పాక్ దాడులు..



**న్యూస్ డెస్క్, 15 అక్టోబర్ (కెరటం న్యూస్):** ఆఫ్ఘనిస్తాన్, పాకిస్తాన్ మధ్య మళ్లీ యుద్ధ మేఘాలు కుమ్ముకున్నాయి. కుర్రం జిల్లాలో పాకిస్తాన్ దళాలు, ఆఫ్ఘాన్ తాలిబాన్ల మధ్య మంగళవారం రాత్రి మరోసారి దాడులు ప్రతి దాడులు జరిగాయి. పాకిస్తాన్ ఆర్మీ తమ 23 మంది సైనికులు మరణించినట్లు, 200 మందికి పైగా తాలిబాన్లను చంపినట్లు చెప్పింది. ఇదిలా ఉంటే కాందహార్ ప్రావిన్సులోని స్పిల్ బోల్డాక్ జిల్లాలో పాకిస్తాన్ దళాలు దాడులకు తెగబడ్డాయి. ఈ దాడుల్లో 12 మంది ఆఫ్ఘాన్ సాధారణ పౌరులు మరణించారు. 100 మందికి పైగా గాయాలపాలయ్యారని తాలిబాన్ అధికారులు చెప్పారు. దీంతో ప్రతీకార దాడులు చేసి, పాకిస్తాన్ సైనిక స్థావరాలను స్వాధీనం చేసుకున్నట్లు ఆఫ్ఘన్ దళాలు ప్రకటించాయి.

# మంత్రి కొండా సురేఖ ఓఎస్డీ తొలగింపు..

## తీవ్ర ఆరోపణలతో రేవంత్ సర్కార్ చర్యలు

## ఓఎస్డీ అరాచకం భరించలేక టెర్మినేట్ చేసిన ప్రభుత్వం



**న్యూస్ డెస్క్, 15 అక్టోబర్ (కెరటం న్యూస్):** అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖల మంత్రి కొండా సురేఖ కార్యాలయంలో ఓఎస్డీగా పనిచేస్తున్న ఎన్. సుమంత్‌ను ప్రభుత్వం విధుల నుంచి తొలగించింది. ఆయనపై పలు తీవ్రమైన ఆరోపణలు వచ్చిన నేపథ్యంలో తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి ఈ కీలక నిర్ణయం తీసుకుంది. మంగళవారం పీసీబీ కార్యదర్శి రవి గగులోతు ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు. పీసీబీలో ఓఎస్డీ నియమితులైన సుమంత్.. డిప్యుటేషన్‌పై మంత్రి కొండా సురేఖ వద్ద ఓఎస్డీగా పనిచేస్తున్నారు. ప్రస్తుత ప్రభుత్వం ఏర్పడిన తర్వాత.. అటవీ, పర్యావరణ శాఖ మంత్రి నుంచి వచ్చిన నోట్ ఆధారంగా 2024 ఫిబ్రవరిలో సుమంత్‌ను పీసీబీలో నియమించి.. వెంటనే మంత్రి పేషీకి పంపించారు. అప్పటి నుంచి ఆయన మంత్రి కార్యాలయంలో కీలక బాధ్యతలు నిర్వహిస్తున్నారు.

సుమంత్‌పై పెద్ద ఎత్తున ఫిర్యాదులు రావడంతో ప్రభుత్వం ఈ చర్య తీసుకున్నట్లు సమాచారం. ప్రతి ప్రభుత్వ విషయంలోనూ జోక్యం చేసుకోవడం, అధికారులపై తీవ్ర ఒత్తిడి తీసుకురావడం, కాలుష్యకారక పరిశ్రమలకు సంబంధించిన కీలక నిర్ణయాలలో నేరుగా జోక్యం చేసుకున్నట్లు ఫిర్యాదులు అందాయి. సుమంత్ కార్యకలాపాలపై కొందరు నేరుగా ముఖ్యమంత్రి కార్యాలయానికి కూడా ఫిర్యాదులు చేసినట్లు తెలిసింది. ఇటీవల సుమంత్‌పై ఆరోపణలు మరింత తీవ్రస్థాయికి చేరడంతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేసినట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. వెంటనే విచారణ జరిపి చర్యలు తీసుకోవాల్సిందిగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని, సంబంధిత అధికారులను సీఎం ఆదేశించినట్లు తెలిసింది. అంతేకాకుండా, నిఘా విభాగం కూడా సుమంత్ కార్యకలాపాలపై సవివరమైన నివేదికను ప్రభుత్వానికి సమర్పించినట్లు సమాచారం. మంత్రి పేషీలో జరిగిన ఒక ముఖ్య సంఘటన కూడా సుమంత్ తొలగింపునకు దారితీసినట్లు తెలుస్తోంది. ఇటీవల జరిగిన మేడారం జాతర పనులకు సంబంధించి ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిపై మంత్రి కొండా సురేఖ, కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గేకు ఫిర్యాదు చేసినట్లుగా వార్తలు వచ్చాయి. ఈ ఫిర్యాదుకు సంబంధించిన నోట్‌ను మంత్రి పీఆర్వోనే మీడియాకు పంపారు. ఈ వివాదంలో ఓఎస్డీ సుమంత్ నేరుగా ఇంజినీర్లతో మాట్లాడి ఒత్తిడి చేసిన అంశం కూడా ప్రభుత్వం దృష్టికి వచ్చినట్లు సమాచారం. మంత్రి పేషీలలో జరుగుతున్న అనవసర జోక్యాన్ని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీవ్రంగా పరిగణించినట్లు తెలుస్తోంది. సుమంత్‌ను తొలగించడం ద్వారా ఇతర మంత్రుల కార్యాలయాలు, సచివాలయంలో ఇలాంటి కార్యకలాపాలు చేస్తున్న వారిపై కూడా ప్రత్యేక దృష్టి సారించాలని సీఎం ఆదేశించినట్లుగా సమాచారం. ప్రభుత్వ పనితీరులో పారదర్శకత, జవాబుదారీతనం ఉండేలా చర్యలు తీసుకుంటున్నట్లు ఈ తొలగింపు ద్వారా ప్రభుత్వం సంకేతం పంపింది.

# ధర లేక కన్నీరు తెప్పిస్తున్న ఉల్లి..

## రూ. 2 లక్షల పెట్టుబడికి రూ.21 వేల ఆదాయం

**న్యూస్ డెస్క్, 15 అక్టోబర్ (కెరటం న్యూస్):** ప్రస్తుతం మార్కెట్‌లో క్వింటాల్ ఉల్లి ధర కేవలం రూ. 300 మాత్రమే పలుకుతోంది. ఈ లెక్కన తన మొత్తం పంటను అమ్మినా రైతుకు వచ్చే రాబడి కేవలం రూ. 21,000 మాత్రమే. ఇది పెట్టిన పెట్టుబడిలో 10 శాతానికి కూడా సరిపోదు. దీనికి తోడు ఉల్లిగడ్డలు తవ్వడానికి, కోయడానికి అయ్యే కూలీల ఖర్చు, ఉల్లిని మార్కెట్‌కు తరలించడానికి అయ్యే రవాణా ఖర్చులు. ఈ ఖర్చులన్నీ పోగా.. రైతుకు తీవ్ర నష్టం వాటిల్లడం ఖాయమైంది. ఈ పరిస్థితిని తట్టుకోలేక, కూలీలను ఏర్పాటు చేయలేక, అమ్మి మరింత నష్టపోలేక శేఖర్ తీవ్ర మనస్తాపానికి గురయ్యారు.

తన కష్టం వృథా కాకూడదు.. పంట పాడైపోకూడదు అనే ఉద్దేశంతో శేఖర్ ఒక గొప్ప నిర్ణయం తీసుకున్నారు. తన పొలంలో ఉన్న ఉల్లిపాయలను ఎవరికి కావాలంటే వారు ఉచితంగా తీసుకెళ్లవచ్చని రాజోలి, చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు తెలియజేశారు. దీంతో స్థానిక ప్రజలు, వ్యాపారులు సంచులతో పొలంలోకి ఎగబడ్డారు. కొందరు రెండు, మూడు సంచుల్లో ఉల్లిగడ్డలు నింపుకుని సంతోషంగా వెళ్లారు. మరికొందరు తమ మోటారు సైకిళ్లు, ఆటోల్లో పెద్దమొత్తంలో తరలించుకుపోగా.. ఒక స్థానిక కూరగాయల వ్యాపారి ఏకంగా ట్రాక్టర్ లోడ్ ఉల్లిపాయలను తరలించడం గ్రామంలో చర్చనీయాంశమైంది.

గిట్టుబాటు ధర లేక నష్టపోయినా.. తన పంట వృథా కాకూడదని ఉదారత చూపిన రైతు శేఖర్ మనస్సు ఎంతో గొప్పదని గ్రామస్తులు కొనియాడారు. కౌలు, పెట్టుబడి కోల్పోయి తీవ్రంగా నష్టపోయిన రైతులను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని, కనీస మద్దతు ధర కల్పించాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. ఉల్లి వంటి పంటలను సాగు చేసే రైతులకు పంట బీమా సౌకర్యాన్ని మెరుగుపరచాలని డిమాండ్ చేస్తున్నారు.

# లిక్కర్ షాపుల వద్ద కొత్త రూల్స్..

## ఇవి పాటించక తప్పదు..



**న్యూస్ డెస్క్, 15 అక్టోబర్ (కెరటం న్యూస్):** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్రంలో కల్తీ మద్యం నియంత్రణకు అనేక చర్యలు తీసుకుంటున్న సంగతి తెలిసిందే. నకిలీ మద్యాన్ని అరికట్టేందుకు లిక్కర్ షాపులు, బార్ల వద్ద అసలైన, నాణ్యమైన మద్యం విక్రయాలు జరిగేలా చర్యలు తీసుకుంటోంది. అందులో భాగంగా ఏపీ ఎక్సైజ్ శాఖ పలు నిబంధనలను అమల్లోకి తీసుకువచ్చింది. ఈ మేరకు ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి ముఖేష్ కుమార్ మీనా ఉత్తర్వులు జారీ చేశారు. ఈ ఉత్తర్వుల ప్రకారం ఇకపై లిక్కర్ షాపుల వద్ద మద్యం బాటిళ్లను ఎలా పడితే అలా అమ్మడానికి వీల్లేదు. మద్యం బాటిల్ మీద ఉన్న క్యూఆర్ కోడ్ స్కాన్ చేసిన తర్వాతనే మద్యం అమ్మకాలు జరపాల్సి ఉంటుంది. దీనికి సంబంధించి ఏపీ ఎక్సైజ్ శాఖ ఇప్పటికే లిక్కర్ షాపు యజమానులు, బార్ల యజమానులకు ఆదేశాలు జారీ చేసింది. మరోవైపు నకిలీ మద్యాన్ని గుర్తించేందుకు ఏపీ ప్రభుత్వం యాప్ తీసుకువచ్చిన సంగతి తెలిసిందే. ఏపీ ఎక్సైజ్ సురక్షా యాప్ పేరుతో మొబైల్ అప్లికేషన్ అందుబాటులోకి తెచ్చింది.ఈ యాప్ ద్వారా మద్యం బాటిల్ మీద ఉన్న క్యూఆర్ కోడ్‌ను తప్పనిసరిగా స్కాన్ చేయాల్సి ఉంటుంది. అలా స్కాన్ చేయగానే ఆ మద్యం ఎక్కడ తయారైంది, ఎటు నుంచి ఎటు వెళ్లిందనే వివరాలు తెలుస్తాయి. ఈ నేపథ్యంలో లిక్కర్ షాపులు. బార్ల వద్ద మద్యం బాటిల్ స్కాన్ చేయడం తప్పనిసరి. అమ్మేముందు లిక్కర్ షాపు యజమానులు మద్యం బాటిల్ స్కాన్ చేసిన తర్వాతనే విక్రయించాల్సి ఉంటుంది. అలాగే తమ వద్ద విక్రయించే మద్యం.. క్యూఆర్ కోడ్ స్కానింగ్ ద్వారా నాణ్యమైనది, నిజమైనదని ధ్రువీకరించాం.. అంటూ బోర్డులు కూడా ఏర్పాటు చేయాలని ఏపీ ఎక్సైజ్ శాఖ నిబంధనలు విధించింది. మరోవైపు మద్యం అమ్మకాలు జరిపే ముందు లిక్కర్ బాటిల్‌పైన సీల్, క్యాప్, హెూలోగ్రామ్ వంటి అంశాలను పరిశీలించాలని నిబంధనల్లో స్పష్టం చేశారు. అలాగే ప్రతీ లిక్కర్ షాపు, బార్లలోనూ తప్పనిసరిగా ఓ రిజిస్టర్ నిర్వహించాల్సి ఉంటుంది. ఈ రిజిస్టర్‌లో ఆ రోజు అమ్మిన లిక్కర్ బ్రాండ్లు, బ్యాచ్ నంబర్లు నమోదు చేయాల్సి ఉంటుంది. అలాగే క్యూఆర్ కోడ్ ఎప్పుడు తనిఖీ చేశారు వంటి వివరాలను కూడా ఈ రిజిస్టర్‌లో నమోదు చేయాలని ఏపీ ఎక్సైజ్ శాఖ.. లిక్కర్ షాపులు, బార్ల యజమానులను ఆదేశించింది.

# కాళేశ్వరం పేరుతో రూ.లక్షల కోట్లు బూడిద పాలు చేశారు -ఉత్తమ్

**న్యూస్ డెస్క్, 15 అక్టోబర్ (కెరటం న్యూస్):** ప్రభుత్వంపై ప్రతిపక్షం బురదజల్లే ప్రయత్నం చేస్తోందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి విమర్శించారు. కృష్ణా, గోదావరి జలాలపై ప్రభుత్వం స్పష్టమైన వైఖరితో ఉందని, నదీజలాల్లో తెలంగాణకు 70 శాతం వాటాపై వాదనలు వినిపించామన్నారు. ఇవాళ సూర్యాపేట జిల్లాలో మీడియాతో మాట్లాడిన ఆయన.. రాష్ట్ర జల హక్కుల విషయంలో రాజీలేని పోరాటం చేస్తున్నామని చెప్పారు. 20 నెలల్లో ట్రైబ్యునల్, కోర్టుల్లో చిత్తశుద్ధితో పోరాటం చేస్తున్నామన్నారు. గత కేసీఆర్ ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టు పేరుతో రూ. లక్షల కోట్లు బూడిద పాలు చేసిందని ధ్వజమెత్తారు. వానాకాలం 67 లక్షల ఎకరాల్లో 148.3 లక్షల టన్నుల ధాన్యం పండింది. గత పదేళ్లలో లేని విధంగా రాష్ట్రంలో వరి సాగైందన్నారు.

# జూబ్లీహిల్స్ ఓట్ల చోరీపై కేటీఆర్ వ్యాఖ్యలు హాస్యాస్పదంగా ఉన్నాయి

**న్యూస్ డెస్క్, 15 అక్టోబర్ (కెరటం న్యూస్):** రాష్ట్రంలో దొంగఓట్లు తెచ్చిందే బీఆర్ఎస్ అని అర్వింద్ ఆరోపించారు బీజేపీ ఎంపీ ధర్మపురి అర్వింద్. జూబ్లీ హిల్స్ ఉప ఎన్నికల టైంలో సింపథి రాజకీయాలపై ఆయన సంచలన వ్యాఖ్యలు చేశారు. జూబ్లీహిల్స్ క్లబ్స్, పబ్స్ కు డ్రగ్స్ సరఫరా ఎవరి కనుసన్నుల్లో నడిచింది? ఆ లోకల్ నాయకుడు ఎవరు అని ప్రశ్నించారు. దీనికి కేటీఆర్ సమాధానం చెప్పాలన్నారు. సింపతి చూపాల్సింది ఎవరికి డ్రగ్స్ సరఫరా చేసిన వాళ్లకా? లేక డ్రగ్స్ బాధితులకా అని అర్వింద్ ప్రశ్నిచారు.

పూర్తి వివరాల్లోకి వెళితే.. నిజామాబాద్ జిల్లాలో మీడియాతో మాట్లాడిన అర్వింద్ కేటీఆర్ వ్యాఖ్యలకు కౌంటర్ ఇచ్చారు. జూబ్లీహిల్స్ ఓట్ల చోరీపై కేటీఆర్ వ్యాఖ్యలు హాస్యాస్పదంగా ఉన్నాయని విమర్శించారు. జూబ్లీహిల్స్ క్లబ్స్, పబ్స్ కు డ్రగ్స్ సరఫరా ఎవరి కనుసన్నుల్లో నడిచాయని ఆయన ప్రశ్నించారు. డ్రగ్స్ కేసుల్లో దొరికిన సెలబ్రెటీలను కేటీఆర్ విడిపించలేదా అంటూ ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.

రాష్ట్రంలో దొంగఓట్లు తెచ్చిందే బీఆర్ఎస్ అని అర్వింద్ ఆరోపించారు. బీఆర్ఎస్ హాయంలో కేసీఆర్, కేటీఆర్ ఇష్టానుసారంగా దొంగ ఓట్లే కాదు ఏకంగా దొంగపాస్ పోర్టులు చేసిన దొంగలు మీరు అంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఈ హయాంలో బోధన్?లో ఒకే ఇంట్లో 42 దొంగ పాస్ పోర్టులు ఇచ్చింది మర్చిపోయారా అని ప్రశ్నించారు. జూబ్లీహిల్స్ లో వెలుగు చూసిన దొంగఓట్లు బీఆర్ఎస్ హయాంలోనే ఎన్ రోల్ అయి ఉంటాయని అనుమానం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పరిస్థితి రోజు రోజుకు దిగజారిపోతోందన్నారు. కల్వకుంట్ల కుటుంబం ఈ దేశ భద్రతకే ముప్పు అన్నారు. బీఆర్ఎస్ పార్టీని ఎవరూ పట్టించుకోవడం లేదన్నారు. కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించే విషయంలో జిల్లా కలెక్టర్ జాగ్రత్తగా పని చేయాలని బిల్లులు ఆపొద్దని సూచించారు.

# నెలాఖరులోగా అక్రిడిటేషన్ పాలసీ సిద్ధం చేయండి

## మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



**న్యూస్ డెస్క్, 15 అక్టోబర్ (కెరటం న్యూస్):** వీలైనంత త్వరగా అక్రిడిటేషన్ కార్డులను జారీ చేయడానికి ఈ నెలాఖరు వరకు పాలసీ విధివిధానాలను కొలిక్కి తీసుకురావాలని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అధికారులను ఆదేశించారు. అర్హులైన జర్నలిస్టుల గౌరవాన్ని కాపాడే విధంగా శాస్త్రీయ పద్ధతిలో అక్రిడిటేషన్ పాలసీ ఉండాలన్నారు. బుధవారం సచివాలయంలో మీడియా అకాడమీ చైర్మన్ కె.శ్రీనివాస రెడ్డి, సమాచార పౌర సంబంధాల శాఖ కమీషనర్ సీహెచ్ ప్రియాంక, సీపీఆర్వో మల్సూర్‌తో కలిసి అక్రిడిటేషన్ పాలసీపై సుదీర్ఘంగా చర్చించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం జర్నలిస్టుల సంక్షేమం కోసం నిరంతరం పని చేస్తుందని తెలిపారు. పాత్రికేయుల కోసం ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ కార్యక్రమాలు అర్హులైన జర్నలిస్టులకు అందేలా విధివిధానాలను రూపొందిస్తున్నామని అన్నారు.

# టీచర్లకు అలర్ట్.. ఇంటర్ లోకల్ క్యాడర్ డిప్యుటేషన్లకు దరఖాస్తులు..!

**న్యూస్ డెస్క్, 15 అక్టోబర్ (కెరటం న్యూస్):** రాష్ట్ర పాఠశాల విద్యా శాఖ ఇంటర్ లోకల్ క్యాడర్ తాత్కాలిక డిప్యుటేషన్లు, బదిలీల కోసం అర్హులైన టీచర్లు, నాన్-టీచింగ్ సిబ్బంది నుండి ఆన్‌లైన్ దరఖాస్తులను స్వీకరించేందుకు అనుమతి ఇచ్చింది. ఈ మేరకు పాఠశాల విద్యా సంచాలకులు డాక్టర్ నవీన్ నికోలస్ బుధవారం సర్క్యులర్ జారీ చేశారు. ప్రభుత్వం ఇటీవల జారీ చేసిన ప్రకారం సబ్ కమిటీ సిఫార్సుల ఆధారంగా ఈ ప్రక్రియ చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. అర్హులైన ఉద్యోగులు అక్టోబర్ 17 నుండి 24 వరకు schooledu.telangana.gov.in వెబ్‌సైట్‌లో ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులు సమర్పించవచ్చు.

రాష్ట్రంలోని అన్ని ప్రాంతీయ సంయుక్త విద్యా సంచాలకులు, జిల్లా విద్యా అధికారులు తమ పరిధిలోని టీచింగ్, నాన్-టీచింగ్ సిబ్బందికి ఈ ఆదేశాలను తెలియజేసి, దరఖాస్తు ప్రక్రియను సజావుగా నిర్వహించాలని విద్యా శాఖ సూచించింది. అర్హులైన అభ్యర్థులు తమ దరఖాస్తు ప్రతిని సంబంధిత RJD లేదా DEO కార్యాలయానికి సమర్పించాల్సి ఉంటుంది. ఈ ఆన్‌లైన్ దరఖాస్తుల ప్రక్రియ ద్వారా టీచర్లకు ఇంటర్ లోకల్ క్యాడర్ తాత్కాలిక బదిలీలు సులభతరం కానున్నాయి. సాంకేతిక సమస్యలు ఎదురైతే హెల్ప్‌లైన్ నంబర్ 8523030307 ను సంప్రదించవచ్చని అధికారిక ప్రకటనలో పేర్కొన్నారు.

# ఇంటి ముందు బైక్ నిలపవద్దని వారించిన కుటుంబాన్నిచితక బాదిన హాస్టల్ యువకులు



**న్యూస్ డెస్క్, 15 అక్టోబర్ (కెరటం న్యూస్):** తమ ఇంటి ముందు గేటుకు అడ్డుగా బైక్ నిలపకండి అని వారించిన కుటుంబాన్ని ప్రైవేటు హాస్టల్‌లో నివాసం ఉంటున్న 30 మంది యువకులు దాడి చేసి గాయపరిచిన సంఘటన కేపీహెచ్‌బీ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం కేపీహెచ్‌బీ కాలనీ రోడ్డు నంబర్ 5 ఎల్ఐజి 932లో నివాసం ఉంటున్న అడ్డాల లీల పవన్ నరసింహ నాయుడు(33) తన ఇంటి గేటుకు అడ్డంగా ఓ యువకుడు తన బైక్?ను నిలపడంతో బైక్ తీయమని అడిగాడు. దీంతో నరసింహ నాయుడుతో సదరు యువకుడు గొడవకు దిగాడు, అతడితో పాటు మరి కొంత మంది యువకులు చేరి నరసింహ నాయుడుతో గొడవ పడి ఇంట్లో ఉన్న నరసింహ నాయుడు, వారి కుటుంబ సభ్యులను తీవ్రంగా కొట్టారు. దీంతో నరసింహ నాయుడుకు కంటి భాగంలో తీవ్ర గాయం అయింది. దీంతో నరసింహ నాయుడు కేపీహెచ్‌బీ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. తనపై దాడి చేసిన వారు రోడ్డు నంబర్ 5లోని శివ బాయిస్ హాస్టల్, శ్రీ ఆంజనేయ బాయిస్ హాస్టల్‌లలో నివాసం ఉంటున్న యువకులని నరసింహ నాయకుడు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు.

# బ్లాక్ మెయిల్ రాజకీయాలకు నేను లొంగను..

## తన అల్లుడి అంశంపై స్పందించిన మంత్రి జూపల్లి



**న్యూస్ డెస్క్, 15 అక్టోబర్ (కెరటం న్యూస్):** బ్లాక్ మెయిల్ రాజకీయాలకు నేను లొంగనని, తప్పుడు వార్తలు, ఆరోపణలపై స్పందించాల్సిన అవసరం లేదని మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. ఇవాళ మీడియాతో చిట్ చాట్ నిర్వహించిన జూపల్లి తన మేనల్లుడు సతీశ్ రావు కనపర్తి ఆర్గానిక్ చైన్ స్టోర్స్ విషయంలో వచ్చిన ఆరోపణపై స్పందించారు. కుట్రపూరిత ఆరోపణల వల్ల నాకు ఎలాంటి ఇబ్బంది లేదని తప్పు ఒప్పులు అందరి దగ్గర జరుగుతాయి. ఏదైనా తప్పు జరిగితే సరిదిద్దుకుంటారన్నారు. లిక్కర్ టెండర్లు చివరి మూడు రోజుల్లో భారీ సంఖ్యలో వస్తాయని గతసారి చివరి మూడు రోజుల్లో 96వేల టెండర్లు పడ్డాయన్నారు.

అసలేంటి మంత్రి అల్లుడి వ్యవహారం?:

అమెరికాలో ఉండే మంత్రి జూపల్లి కృష్ణారావు మేనల్లుడు సతీశ్ రావు కనపర్తి తన మేనమామ మంత్రి కావటంతో ఆయన ఇండియాకు వచ్చి ఆర్గానిక్ చైన్ స్టోర్స్ పేరుతో వ్యాపారం మొదలు పెట్టినట్లు ప్రచారం జరుగుతోంది. హైద్రాబాద్?లో 4 స్టోర్?లు ప్రారంభించిన సతీశ్ రావు నేచురల్?గా పండిన వ్యవసాయ ఉత్పత్తులు అందించి ఆరోగ్యం కాపాడుతానని ప్రజలను నమ్మించి వారి వద్ద కోట్లు వసూలు చేసినట్లు ప్రచారం జరుగుతోంది. ఆయన్ను నమ్మి అనేక మంది సీనియర్ సిటిజన్లు తమ జీవిత కష్టార్జితం అంతా తెచ్చి సతీష్ కు అప్పగించారు. కొంతకాలం నెల నెల వడ్డీలు కడుతూ వారిలో నమ్మకం కలిగించిన సతీశ్ అలా కోట్లాది రుపాయలు వసూలు చేశారు. అనంతరం ఆ సొమ్మంతా పక్కదారి పట్టించి అమెరికా పరార్ అయ్యారని దాంతో తమ డబ్బులెవని అడిగిన బాధితులను సతీశ్ రావు బెదిరిస్తున్నారనే ఆరోపణలు గుప్పుమంటున్నాయి. ఈ నేపథ్యంలో ఈ అంశంపై మంత్రి జూపల్లి స్పందించారు.

# ఆఫ్ఘాన్-పాక్‌ల మధ్య తీవ్ర ఉద్రిక్తత..

## సాధారణ పౌరులపై పాక్ దాడులు..

మొదటి పేజీ తరువాయి



ఈ దాడులపై తాలిబాన్ అధికార ప్రతినిధి జబిబుల్లా ముజాహిద్ మాట్లాడుతూ.. పాక్ దళాలు సాధారణ పైరులపై దాడులు చేశాయని, ఆఫ్ఘాన్ దళాల ప్రతీకార చర్యలో అనేక మంది పాక్ సైనికులు మరణించినట్లు చెప్పారు. 12 మంది చనిపోయినట్లు ఆయన ట్వీట్ చేశారు. ప్రతీకార దాడిలో అనేక పాకిస్తాన్ పోస్టుల్ని స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు.

ఈ వారంలో ఇరు వర్గాలు సరిహద్దు వెంబడి కాల్పులు జరుపుతుండటంతో డ్యూరాండ్ లైన్ వద్ద ఉద్రిక్తతలు నెలకొన్నాయి. తాలిబాన్ విదేశాంగ మంత్రి అమీర్ ఖాన్ ముత్తాఖీ భారత పర్యటనలో ఉన్న సమయంలోనే, పాకిస్తాన్ ఆఫ్ఘాన్ రాజధాని కాబూల్‌పై వైమానిక దాడులు చేసింది. పాక్ తాలిబాన్ లీడర్ టార్గెట్‌గా దాడులు చేసినట్లు చెప్పింది. ఈ సంఘటన తర్వాత తాలిబాన్ దళాలు పాకిస్తాన్‌పై ప్రతీకారం తీర్చుకుంటున్నాయి.

# ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు కొత్త తిప్పలు..

## వారి ఖాతాల్లో మాత్రమే డబ్బులు జమ

**న్యూస్ డెస్క్, 15 అక్టోబర్ (కెరటం న్యూస్):** ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు కొత్త సమస్యలు ఎదురవుతున్నాయి. మరీ ముఖ్యంగా బ్యాంకు ఖాతాల విషయంలో గందరగోళం నెలకొని.. నిధులు జమ కావడం లేదు. సాంకేతిక సమస్యల వల్ల ఈ సమస్యలు తలెత్తుతున్నాయి అంటున్నారు అధికారులు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల డబ్బులు లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో జమ కావడంలో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. యాప్‌లో నమోదు చేసిన బ్యాంకు ఖాతాల్లో కాకుండా, ఈ-కేవైసీ పూర్తయిన బ్యాంక్ అకౌంట్లలోనే డబ్బులు జమ అవుతుండటంతో లబ్ధిదారులు గందరగోళానికి గురవుతున్నారు. కొందరు లబ్ధిదారులు ఈ ఖాతాలను వినియోగించడం లేదు. మరి కొన్ని అకౌంట్ల విషయానికి వస్తే.. బ్యాంకుల్లో తీసుకున్న లోన్ల కారణంగా.. అధికారులు వాటిని హెూల్డ్‌లో పెట్టడంతో డబ్బులు లబ్ధిదారులు చేతికి అందడం లేదు. ఈ సమస్యల వల్ల ఇళ్లు కట్టుకుంటున్నవారు, ఇతర పథకాల లబ్ధిదారులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు. కొందరు లబ్ధిదారులు ఈ ఖాతాలను వినియోగించడం లేదు. మరి కొన్ని అకౌంట్ల విషయానికి వస్తే.. బ్యాంకుల్లో తీసుకున్న లోన్ల కారణంగా.. అధికారులు వాటిని హెూల్డ్‌లో పెట్టడంతో డబ్బులు లబ్ధిదారులు చేతికి అందడం లేదు. ఈ సమస్యల వల్ల ఇళ్లు కట్టుకుంటున్నవారు, ఇతర పథకాల లబ్ధిదారులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు.

వాస్తవానికి ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి రూ.5 లక్షల రూపాయల ఆర్థిక సాయం అందిస్తోంది. సర్కార్ నుంచి వచ్చే ఈ డబ్బులు.. లబ్ధిదారులు యాప్‌లో నమోదు చేసిన బ్యాంకు ఖాతాల్లోనే జమ కావాలి. అయితే ఇటీవల ప్రభుత్వం.. నగదు జమకు సంబంధించి కొత్త రూల్స్ అమలు చేస్తోంది. దీనిలో భాగంగా ఈ కేవైసీ పూర్తయిన ఖాతాల్లోనే డబ్బులు జమ చేస్తూ వస్తోంది. ఫలితంగా పథకం ప్రారంభంలో లబ్ధిదారులు యాప్‌లో ఇచ్చిన అకౌంట్లలో డబ్బులు జమ అవ్వడం లేదు. పైగా లబ్ధిదారుల ఆధార్‌తో అనుసంధానమైన వేరే ఈ-కేవైసీ ఖాతాల్లో డబ్బులు జమ అవుతున్నాయి. ఇది లబ్ధిదారులకు పెద్ద తలనొప్పి వ్యవహారంగా మారింది.

# రీజినల్ రింగ్ రోడ్డు ఉత్తర భాగానికి గ్రీన్ సిగ్నల్..

## త్వరలోనే టెండర్లు, నవంబర్‌లో పనులు ప్రారంభం

మొదటి పేజీ తరువాయి

పీఏటీఎస్‌సీ ఆమోదం తర్వతనే ఈ ప్రాజెక్టుకు పీపీపీఏసీ (పబ్లిక్ ప్రైవేట్ పార్ట్‌నర్‌షిప్ అప్రైజల్ కమిటీ) ఆమోద ముద్ర లభిస్తుంది. ప్రస్తుతం ఆర్‌ఆర్‌ఆర్.. ఉత్తర భాగం పీపీపీఏసీ ఆమోద ముద్ర కోసం వేచి చూస్తోంది. త్వరలోనే కమిటీ సమావేశం అయ్యి.. దీనికి తుది అనుమతి ఇస్తారని తెలుస్తోంది. అనంతరం ఈ ప్రాజెక్టుకు కేంద్ర కేబినెట్ ఆర్థిక వ్యవహారాల కమిటీ నుంచి తుది అనుమతి లభిస్తుంది. ఈ ప్రక్రియ పూర్తయిన వెంటనే టెండర్లను ఆహ్వానించి.. రోడ్డు నిర్మాణ పనులు మొదలు పెడతారు. దీంతో నవంబర్‌లోనే ఉత్తర భాగం టెండర్లను తెరవనున్నారని సమాచారం. మరో 15 లేదా నెల రోజుల్లో దీనిపై స్పష్టత రానుంది.

అప్పటికి ఆర్‌ఆర్‌ఆర్ రోడ్డుకు జాతీయ రహదారి నంబర్ రావాల్సి ఉంది. దీనికి ఎన్‌ఎచ్ 161ఏఏ నంబర్ కేటాయించనున్నారని సమాచారం. ఆర్‌ఆర్‌ఆర్.. నేషనల్ ఎక్స్‌ప్రెస్‌వేగా రికార్డుల్లో ఉంటుందని తెలుస్తోంది. ప్రస్తుతం 161ఏఏ నంబర్.. సంగారెడ్డి నుంచి భువనగిరి మీదుగా చౌటుప్పల్ వరకు విస్తరించి ఉన్న రోడ్డుకు ఉంది. అయితే రీజనల్ రింగ్ రోడ్డు ప్రతిపాదన రాకముందు వరకు కూడా ఈ రోడ్డు రాష్ట్ర రహదారిగా ఉండేది. ఆర్‌ఆర్‌ఆర్ ప్రతిపాదన సమయంలోనే దీన్ని నేషనల్ హైవేగా గుర్తించారు. అలానే దీనిని ఎక్స్‌ప్రెస్ వేగా నిర్మించాలని నిర్ణయించడంతో.. గతంలోని పాత రోడ్డుకు బదులు.. గ్రీన్‌ఫీల్డ్ రహదారిని నిర్మించాలని తర్వాత నిర్ణయించారు.

ఇప్పటికే ఎన్‌ఎచ్161 నంబర్‌తో ఒక ప్రధాన నేషనల్ హైవే, ఎన్‌ఎచ్ 161ఏ నంబర్‌తో మరో రోడ్డు ఉన్నాయి. ఈ నేపథ్యంలో ఆర్‌ఆర్‌ఆర్ రోడ్డుకు ఎన్‌ఎచ్ 161ఏఏ నంబర్ ఇచ్చారు. అయితే మూడు రోడ్లకు ఒకే నంబర్ ఉండటం వల్ల అయోమయం ఏర్పడే అవకాశం ఎక్కువ. అందుకే, రీజినల్ రింగ్ రోడ్‌కు కొత్త నంబర్ కేటాయించాలనే అభిప్రాయం కూడా ఉంది. దీనిపై అంతిమ నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. ఆ నిర్ణయం వెలువడే వరకు రీజినల్ రింగ్ రోడ్ ఎన్‌ఎచ్ 161ఏఏ నంబర్‌తోనే కొనసాగనుంది.

# త్రివేణిలో కలాం జయంతి వేడుకలు





**ఖమ్మం ఎడ్యుకేషన్, 15 అక్టోబర్ (కెరటం న్యూస్):** భారత క్షిపణి పితామహుడు మిస్సైల్ మాన్ ఆఫ్ ఇండియా గా పేరొందిన భారత మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా కలాం చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా త్రివేణి పాఠశాల పాఠశాల డైరెక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి గారు మాట్లాడుతూ భారతదేశపు మిస్సైల్ మ్యాన్ గా పేరుగాంచిన కలామ్ ముఖ్యంగా బాలిస్టిక్ క్షిపణి, ప్రయోగ వాహన సాంకేతికత అభివృద్ధికి కృషిచేశారు. 1998లో భారతదేశ పోఖ్రాన్-%××% అణు పరీక్షలలో కీలకమైన, సంస్థాగత, సాంకేతిక, రాజకీయ పాత్ర పోషించాడు. కలామ్ తన పుస్తకం ఇండియా 2020 లో 2020 నాటికి భారతదేశాన్ని ఒక అభివృద్ధి చెందిన దేశంగా మార్చడానికి అభివృద్ధి ప్రణాళికలు సూచించారు. భారతదేశపు అత్యున్నత పౌర పురస్కారమైన భారతరత్నతో సహా అనేక ప్రతిష్ఠాత్మక అవార్డులను అందుకున్నారు అని తెలియజేశారు. ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ కలామ్ గారు రాజకీయంగా భారత దేశం అంతర్జాతీయ సంబంధాలలో మరింత దృఢమైన నిర్ణయాలు తీసుకుని నిర్ణయాత్మక పాత్ర పోషించాలని కోరుకున్నారని, తాను సుదీర్ఘ కాలం కృషి చేసి అభివృద్ధి చేసిన అణ్వాయుధ కార్యక్రమం, కాబోయే ప్రపంచ ప్రబల శక్తిగా భారతదేశ స్థానాన్ని సుస్థిరం చేసే సాధనాల్లో ఒకటిగా అతను భావించారు అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ స్వప్న ముస్తఫా, క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్ సందీప్ మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఉన్నత విద్యతోనే సర్వతోముఖాభివృద్ధి

**ఖమ్మం ఆర్డీఓ నరసింహారావు**



**ఖమ్మం టౌన్, 15 అక్టోబర్ (కెరటం న్యూస్):** ఉన్నత విద్యతోనే సర్వతోముఖాభివృద్ధి సాధ్యమని, అందుకు విద్యార్థులు క్రమశిక్షణ పాటించి ఉన్నత లక్ష్యాన్ని సాధించాలని ఖమ్మం ఆర్డీఓ జి. నరసింహారావు కోరారు. కొణిజర్ల కు చెందిన నిరుపేద రజాక్, నూర్జహాన్ దంపతుల కుమారుడు షఫీ ఇంజనీరింగ్ విద్యకు చేయూత కై పరిశ సీతారత్నం చారిటబుల్ ట్రస్ట్ ను అభ్యర్థించారు. పరిశసీతారత్నం చారిటబుల్ ట్రస్ట్ చేయూతగా ఇస్తున్న ఇరవైవేలరూపాయల చెక్కును, జ్ఞాపికను ఖమ్మం ఆర్డీఓ కార్యాలయంలో ఆర్డీఓ జి నరసింహారావు విద్యార్థికి అందించారు. ఈకార్యక్రమంలో పరిశసీతారత్నం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ పరిశపుల్లయ్య, విశ్రాంత యంపిఓ జిలక్ష్మయ్య, విశ్రాంత ఉపాధ్యాయులు బి. కోట్యా, విద్యార్థి తండ్రి రజాక్ మియా పాల్గొన్నారు.

# మౌంట్ ఎవరెస్ట్ అధిరోహణ కోసం ఆర్థిక సాయం చేయరూ

**మౌంటెనీర్ మోతీ కుమార్ విజ్ఞప్తి**



**ఖమ్మం టౌన్, 15 అక్టోబర్ (కెరటం న్యూస్):** మౌంట్ ఎవరెస్ట్ అధిరోహణ కోసం ఆర్థిక సాయం చేయాలని దాతలకు మౌంటెనీర్ మోతీకుమార్ బుధవారం ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. ఖమ్మం జిల్లా పెనుబల్లి మండలం, సోమ్లా నాయక్ తండాకు చెందిన తాను ఇప్పటికి ఆఫ్రికాలోని మౌంట్ కిలిమాంజారో, రష్యాలో మౌంట్ ఎల్బ్రూస్ అధిరోహించినట్లు తెలిపారు. ప్రస్తుత తన లక్ష్యం ప్రపంచంలోని ఎత్తయిన శిఖరం మౌంట్ ఎవరెస్ట్‌ను అధిరోహించడమేనని తెలిపారు. ఎవరెస్ట్ యాత్రకు అనుమతి ఫీజులు, పరికరాలు, గైడ్స్, ట్రైనింగ్, బీమా, ప్రయాణ ఖర్చులు మొత్తం 44.40 లక్షలవుతుందని తెలిపారు. ఈ యాత్ర ద్వారా నా కలను నెరవేర్చుకోవడమే గాకుండా తెలంగాణ యువతకు ప్రేరణగా నిలవాలని ఆశిస్తున్నట్లు తెలిపారు. నిరు పేద కుటుంబం వచ్చిన తన వద్ద అంత డబ్బు లేదని, ప్రభుత్వంతో పాటు ప్రయివేట్ సంస్థలు, దాతలు విరాళాల రూపంలో సహకరించాలని కోరారు. సహృదయులు 9346433658 నెంబర్‌కు ఫోన్ పే, గూగుల్ పే ద్వారా ఆర్థిక సాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.

# జాతీయ స్కేటింగ్ కు స్మార్ట్ కిడ్జ్ విద్యార్థిని ఎంపిక

**చిన్నారి పసుపులేటి వీక్షకు స్కేటింగ్ లో పతకాల పంట**



**ఖమ్మం ఎడ్యుకేషన్, 15 అక్టోబర్ (కెరటం న్యూస్):** స్థానిక స్మార్ట్ కిడ్జ్ పాఠశాలలో ఒకటో తరగతి విద్యార్థిని పసుపులేటి వీక్ష జాతీయస్థాయి స్కేటింగ్ పోటీలకు ఎంపికై జిల్లా ఖ్యాతిని ఇనుమడింప చేసింది. పాఠశాల చిన్నారి వీక్ష హైదరాబాదులో నిర్వహించిన తెలంగాణ స్టేట్ ఇంటర్ డిస్ట్రిక్ట్ రోలర్ స్కేటింగ్ ఛాంపియన్షిప్ 2025 రాష్ట్ర స్థాయి రోలర్ స్కేటింగ్ పోటీలలో రెండు విభాగాలలో పతకాలను సొంతం చేసుకుంది. 400 మీటర్ల రోలర్ స్కేటింగ్ లో సిల్వర్ మెడల్, మరో విభాగం 600 మీటర్ల స్కేటింగ్లో మరో సిల్వర్ మెడల్ ను సాధించి డిసెంబర్ లో జరిగే జాతీయ స్థాయి రోలర్ స్కేటింగ్ పోటీలకు ఎంపికైంది. అదేవిధంగా జిల్లాస్థాయి స్కేటింగ్ పోటీలలో 600 మీటర్ల విభాగంలో గోల్డ్ మెడల్ ను, 400 మీటర్ల స్కేటింగ్ విభాగంలో సిల్వర్ మెడల్ ను సాధించింది. పలు విభాగాలలో రోలర్ స్కేటింగ్ లో వరుసగా పతకాల పంట పండించిన చిన్నారి పసుపులేటి వీక్షను పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణ చైతన్య బుధవారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో మెడల్స్ అందించి అభినందించారు. ఈ సందర్భంగా కరెస్పాండెంట్ చింతనిప్పు కృష్ణ చైతన్య మాట్లాడుతూ తమ పాఠశాలలో చదువుతోపాటు క్రీడా, సాంస్కృతిక, సాంప్రదాయ అంశాలలో ప్రత్యేకంగా తర్ఫీదు ఇస్తున్నామన్నారు. అందువలన పాఠశాల చిన్నారులు వివిధ జాతీయ, రాష్ట్ర, జిల్లా స్థాయి పోటీలలో నైపుణ్యాలను ప్రదర్శించి బహుమతులను పొందుతున్నారని తెలిపారు. చిన్నారి పసుపులేటి వీక్ష జాతీయ స్థాయి రోలర్ స్కేటింగ్ పోటీలకు ఎంపిక కావడం ఆనందంగా ఉందని తెలియజేశారు. పసుపులేటి వీక్ష ను పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య, ప్రిన్సిపల్,ఉపాధ్యాయులు అభినందించారు.





# ఉచిత శిశు హృదయ స్క్రీనింగ్ శిబిరం సక్సెస్

**ఐ ఏ పి అధ్యక్షులు డాక్టర్ కూరపాటి ప్రదీప్ కుమార్**



**ఖమ్మం బ్యూరో, 15 అక్టోబర్ (కెరటం న్యూస్):** చిన్న పిల్లల్లో గుండే సంబంధిత సమస్యలు రోజురోజుకి పెరుగుతున్నాయి . అందుకని ఏఐజి హాస్పిటల్స్ బంజారా హిల్స్ హైదరాబాద్ వారి సహకారంతో ఇండియన్ అసోసియేషన్ పెడియాట్రిక్ (ఐఏపి) ఖమ్మం వారి ఆధ్వర్యంలో ఉచిత శిశు హృదయ (పెడియాట్రిక్ కార్డియాక్) స్క్రీనింగ్ శిబిరం ఐఎంఏ హాల్లో ఏర్పాటు చేశామని నిర్వాహకులు తెలిపారు . జననానికి సంబంధిత హృదయ సమస్యలు , హృదయ స్పందనలో తేడాలు , హృదయంలో రంధ్రాలు , శ్వాస సమస్యలు , శ్వాసనాళ ఇన్ఫెక్షన్లు ఉన్న పిల్లలు ఏడుస్తున్నప్పుడు చర్మం నీలిరంగు అవడం వంటివి పై ఉచిత 2డి ఏకో కో స్క్రీనింగ్ చేయించుకోవడానికి వచ్చిన పిల్లల తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు . పుట్టినప్పుడు తీవ్రమైన గుండె సమస్యలు ఉన్న శిశువులకు వెంటనే శస్త్రచికిత్స చేయించుకోవడం అలాగే గతంలో శస్త్రచికిత్స జరిగిన పిల్లలకు అవసరమైన సలహా సూచనలు అందించారు . ప్రతి బిడ్డకీ ఆరోగ్యకరమైన హృదయ స్పందన అవసరం ఎంతైనా ఉందన్నారు . ఈ కార్యక్రమంలో హెచ్ ఓ డి, సీనియర్ కన్సల్టెంట్ పీడియాట్రిక్ కార్డియాక్ సర్జన్ డాక్టర్ చిన్నస్వామి రెడ్డి , కన్సల్టెంట్ పీడియాట్రిక్ కార్డియాక్ డాక్టర్ దసన్న లింగ స్వామి , ఇండియన్ అసోసియేషన్ పెడియాట్రిక్ అధ్యక్షులు డాక్టర్ కె. ప్రదీప్ కుమార్ , సెక్రెటరీ డాక్టర్ ఎ. భారత కుమార్ , ట్రెజరర్ డాక్టర్ సాయి భార్గవ లు పాల్గొన్నారు.



# కలాం సేవలు చిరస్మరణీయం



**ఖమ్మం టౌన్, 15 అక్టోబర్ (కెరటం న్యూస్):** శాస్త్రవేత్త, మాజీ రాష్ట్రపతి ఏ పి జె అబ్దుల్ కలామ్ దేశానికి అందించిన సేవలు చిరస్మరనీయమని ఖమ్మం నగర 23 వ డివిజన్ కార్పొరేటర్ షేక్ మాక్బుల్ అన్నారు. బుధవారం అబ్దుల్ కలామ్ జన్మదినోత్సవం సందర్భంగా స్థానిక ముస్తఫానగర్ సెంటర్ లోని అబ్దుల్ కలామ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాక్బుల్ మాట్లాడుతూ శాస్త్ర, సాంకేతిక రంగాలలో తాను అందించిన సేవలు దేశ అభివృద్ధి లో ఎంతో ప్రాముఖ్యత కలిగి ఉందన్నారు. “కలలు కనండి-వాటిని సాకారం చేసుకొండ”ని కలామ్ ఇచ్చిన సందేశం యువత కు స్ఫూర్తిదాయకం కలిగించిదన్నారు. భారత రాష్ట్రపతి గా ఉన్నతమైన విలువలతో తన బాధ్యత ను నిర్వహించి దేశ ప్రజల గుండెల్లో చిరకాలం నిలిచిపోయారని, రాష్ట్రపతి పదవీకే వన్నెతేచ్చిన ధీరుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు ఇలియాస్, సలీం, యం బి సి సకిన, అజూ, లాల, జాకీర్, కరీముల్లా, బండారు శ్రీను, షేక్ అజీజ్ సాబ్, షేక్ ఉమ్మాన్ తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీతమ్మను గెలిపించండి..



**హైదరాబాద్ బ్యూరో, 15 అక్టోబర్ (కెరటం న్యూస్):** జూబ్లీహిల్స్ నియోజకవర్గం నుండి బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి మాగంటి సునీత గెలుపునే లక్ష్యంగా, వెంగళరావు నగర్, సిద్ధార్థ నగర్ పరిధిలోని 78 పోలింగ్ బూత్ ప్రాంతంలో పార్టీ కార్యకర్తలతో కలిసి విస్తృతంగా ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ప్రజలను ఉద్దేశించి కారు గుర్తుపై ఓటు వేసి ఘన విజయం సాధించగలరని కోరుతూ ప్రచారం నిర్వహించిన ఖమ్మం బి ఆర్ ఎస్ పార్టీ నగర అధ్యక్షుడు పగడాల నాగరాజు, స్థానిక బి ఆర్ ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రజల్లో ఉత్సాహం నింపారు. ప్రచారం సందర్భంగా స్వర్గీయ మాగంటి గోపీనాద్ ప్రజా సేవా కార్యక్రమాలను వివరించి, ఆయన చేపట్టిన అభివృద్ధి పథాన్ని కొనసాగించేందుకు శ్రీమతి సునీతని గెలిపించాలని పిలుపునిచ్చారు. “కారు గుర్తు.... ఒకే ఓటు... అభివృద్ధి బాటలో జూబ్లీహిల్స్” అనే నినాదాలతో గళమెత్తారు. అదేవిధంగా, ప్రతి ఇంటికీ కాంగ్రేస్ పార్టీ ఇచ్చిన హామీలు నెరవేర్చకపోగా ప్రతి ఒక్కరికి బాకీ పడిందని ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా కాంగ్రేస్ పార్టీ వైఫల్యాలను చాటిచెప్పుతూ “బాకీ కార్డులు”ను ఇంటింటికి పంపిణీ చేయడం ద్వారా ప్రజల్లో చైతన్యం కలిగించారు. ఈ ప్రచార కార్యక్రమంలో పార్టీ స్థానిక నాయకులు, కార్యకర్తలు, మహిళా విభాగం ప్రతినిధులు, యువజన విభాగం కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# మైనారిటీ నేత అలీ మస్కతికి ఎంపీ వద్దిరాజు సత్కారం



**హైదరాబాద్ బ్యూరో, 15 అక్టోబర్ (కెరటం న్యూస్):** బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర మైనారిటీ నేత అలీ మస్కతిని శాలువాతో సత్కరించారు. ఆయన కాంగ్రెస్ పార్టీని వీడి ఇటీవలే బీఆర్ఎస్ లో చేరిన విషయం తెలిసిందే. అలీ బుధవారం మధ్యాహ్నం తెలంగాణ భవన్ విచ్చేసిన సందర్భంగా ఎంపీ రవిచంద్ర ఆయనకు స్వాగతం పలికి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీ, బీఆర్ఎస్ కేంద్ర కార్యాలయం ఇంఛార్జి రావుల చంద్రశేఖరరెడ్డి, పార్టీ నాయకులు పుస్తె శ్రీకాంత్, ఆశీస్ కుమార్ యాదవ్,పర్వతం సతీష్, పవన్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# తెలంగాణ భవన్ లో ఎంపీ వద్దిరాజు సమావేశం



**హైదరాబాద్ బ్యూరో, 15 అక్టోబర్ (కెరటం న్యూస్):** ఎంపీ వద్దిరాజు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, శాసనమండలిలో ప్రతిపక్ష నేత సిరికొండ, మాజీ మంత్రులు గంగుల, తలసాని, శ్రీనివాస్ గౌడ్ తదితర బీసీ నాయకులతో కలిసి తెలంగాణ భవన్ లో రాజ్యసభ సభ్యులు, బీసీ జేఏసీ ఛైర్మన్ ఆర్ కృష్ణయ్య రిజర్వేషన్స్ పెంపుదల అంశంలో పాలకులపై వత్తిడి పెంచేందుకు గాను ఈనెల 18వతేదీన రాష్ట్ర బంద్ కు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన బుధవారం మధ్యాహ్నం తెలంగాణ భవన్ కు విచ్చేసి మద్దతు తెల్పాల్సిందిగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టీ.రామారావును కలిసి కోరారు. రిజర్వేషన్స్ పెంపుదలకు తమ పార్టీ మొదటి నుంచి సానుకూలమని,18వతేదీ బంద్ కు నైతిక మద్దతు ఉంటుందని కేటీఆర్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఎంపీ రవిచంద్ర, శాసనమండలిలో ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదనాచారి, మాజీ మంత్రులు గంగుల కమలాకర్, తలసాని శ్రీనివాస్ యాదవ్, వీ.శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్, ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, మాజీ ఎమ్మెల్యేలు దాస్యం వినయ్ భాస్కర్, కోరుకంటి చందర్, బీఆర్ఎస్ నాయకులు శుభప్రద్ పటేల్, డాక్టర్ చెరుకు సుధాకర్, కోతి కిశోర్, బాలరాజ్ యాదవ్, రాజారామ్ యాదవ్, చల్లా హరిశంకర్, బీసీ సంక్షేమ సంఘం జాతీయ నాయకులు జాజుల శ్రీనివాస్ గౌడ్, నారగోని వెంకటయ్య, గుజ్జ కృష్ణ తదితర ప్రముఖులు పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్‌లపై కేంద్రం రాజకీయ ఆటలు

**బీసీ రిజర్వేషన్ల అమలుకు అడ్డుకట్ట వేస్తున్న కేంద్రం**

**బీసీ బిల్లు అమలుకు కేంద్రంపై రాష్ట్రం ఒత్తిడి తేవాలి**

**అక్టోబర్ 17న చలో రాజ్ భవన్ ముట్టడి.**

**సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్, ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు**



**ఖమ్మం టౌన్, 15 అక్టోబర్ (కెరటం న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో బీసీ వర్గాలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు పై కేంద్రం రాజకీయ ఆటలు ఆడుతుందని, సామాజిక న్యాయం కోసం, పేద, వెనుకబడిన వర్గాల అభివృద్ధి కోసం అవసరమైన ఈ రిజర్వేషన్లను అడ్డుకోవడం బీజేపీ ప్రభుత్వం దుర్మార్గమైన చర్య అని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్, ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు లు విమర్శించారు. బుధవారం నాడు స్థానిక సుందరయ్య భవనంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వరకు సభ్యులు యర్రా శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన జిల్లా కమిటీ సమావేశంలో పోతినేని, నున్నా మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రాజకీయ ఉద్దేశంతోనే బీసీ రిజర్వేషన్ అమలు కాకుండా అడ్డుకుందని అన్నారు. 42 శాతం బీసీ రిజర్వేషన్ అమలుకు రాష్ట్ర ప్రభుత్వం గతంలోనే అసెంబ్లీలో చర్చ పెట్టిందని ఆ సమయంలో అన్ని రాజకీయ పార్టీలు మద్దతు తెలిపాయని గుర్తు చేశారు. అసెంబ్లీ ఆమోదంతో బిల్లును రాష్ట్రపతి, గవర్నర్ లకు రాష్ట్ర ప్రభుత్వం పంపించిందని అక్కడ బిల్లు ఆమోదించకుండా కేంద్రం కావాలనే కాలయాపన చేస్తున్నారని ఆరోపించారు. బిజెపియతర ప్రభుత్వాలు ఉన్న రాష్ట్రాలలో ప్రభుత్వాలను నిర్వీర్యం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్రలు పన్నుతోందని ఆరోపించారు. బిసి రిజర్వేషన్ అమలు కోసం రాష్ట్ర ప్రభుత్వం అన్ని రాజకీయ పక్షాల నాయకులను ఢిల్లీకి తీసుకెళ్లి కేంద్రంపై బలమైన ఒత్తిడి తీసుకురావాలని డిమాండ్ చేశారు. బీసీ రిజర్వేషన్ల అమలుకు అడ్డుపడే ప్రయత్నాలను సిపిఎం గట్టిగా ఎదుర్కొంటుందని తెలిపారు.

బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయకపోతే ఉద్యమాలను చేపడతామని స్పష్టం చేశారు. ఇప్పటికే స్థానిక ప్రభుత్వాలు లేకపోవడం వల్ల గ్రామాల్లో అనేక సమస్యలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని కేంద్ర నుంచి వచ్చే నిధులు రాకుండా పోతున్నాయని అవేదన వ్యక్తం చేశారు. సత్వరమే స్థానిక సంస్థల ఎన్నికలు జరపాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.

గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పైన పార్టీ యంత్రాంగం సర్వేలు నిర్వహించి ఉద్యమాలు చేపడతామని తెలియజేశారు. అసెంబ్లీ ఆమోదించిన బిల్లుకు కేంద్ర ప్రభుత్వం ఆమోదముద్ర వేయాలని, రాజ్యాంగంలోని తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చాలని అక్టోబర్ 17న చలో రాజ్ భవన్ ముట్టడి కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలియజేశారు. ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు బండి రమేష్, వై విక్రమ్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బొంతు రాంబాబు, మాదినేని రమేష్, బండి పద్మ మరియు పార్టీ జిల్లా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# యస్.బి.ఐ.టి. విద్యార్థినికి బంగారు పతకం



**ఖమ్మం ఎడ్యుకేషన్, 15 అక్టోబర్ (కెరటం న్యూస్):** రాష్ట్రస్థాయి రోలర్ స్కేటింగ్ పోటీలలో తమ కళాశాల మొదటి సంవత్సర విద్యార్థిని గణేష్ హాలయ బంగారు పతకం సాధించిందని కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. హైదరాబాద్లో నిర్వహించిన పోటీలలో వివిధ జిల్లాల నుంచి పాల్గొన్న క్రీడాకారులందరిలో అద్భుత ప్రదర్శనకు గాను బంగారు పతకం అందుకుందని, వచ్చే నెలలో జరుగబోయే జాతీయ స్థాయి పోటీలకు అర్హత సాధించిందని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థిని హాలయను కళాశాల యాజమాన్యం ఘనంగా సత్కరించి అభినందించారు.అనంతరం కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ జి.ధాత్రి మట్లాడుతూ తాము విద్యతో పాటు తమ కళాశాల విద్యార్థులకు క్రీడలపై ప్రత్యేక శిక్షణను అందిస్తూ ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. మొదటి సంవత్సరం నుండే క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాల పట్ల మక్కువ ఉన్న విద్యార్థులను గుర్తించి, వారి నైపుణ్యాలకు అనుగుణంగ కావలసిన పరికరాలను యాజమాన్యం తరుపున అందించి ప్రోత్సహిస్తునట్లు తెలిపారు. ప్రిన్సిపాల్ జి.రాజ్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులకు నిరంతరం కేవలం విద్య పట్లనే కాకుండా క్రీడలు, సాంస్కృతిక కార్యమాలలో కూడా భాగస్వామ్యం కావడం వల్ల వారి మానసిక ఉల్లాసానికి తోడ్పడతాయని కళాశాల తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లల ఇష్టాఅయిష్టాలను గ్రహించి వారిలో దాగి ఉన్న కళలను ప్రోత్సహించాలని తద్వారా భవిష్యత్తులో జాతీయ స్థాయి క్రీడాకారులను అందించగలరని సూచించారు.ఈ కార్యక్రమంలో కళాశాల అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, డా..ఎ.వి.వి. శివ ప్రసాద్, డా.. జె. రవీంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

# మాలలను నమ్మించి మోసం చేసిన కాంగ్రెస్ సర్కార్

## మాలలకు రేవంత్ రెడ్డి మూల్యం చెల్లించక తప్పదు

**సిఎం పదవికి సామాజిక న్యాయం అక్కర్లేదా?**

**వర్గీకరణకు బీజం కాంగ్రెస్ వేస్తే**

**దేశం మొత్తం వేసింది బిజెపి నే**

**మాల మహానాడు అండ్ రాక్స్ జాతీయ అధ్యక్షులు డా.,రత్నాకర్**



**కరీంనగర్, 15 అక్టోబర్ (కెరటం న్యూస్):** వర్గీకరణ పేరుతో దళితుల ఐక్యత పై దేశవ్యాప్త చరిత్రలోనే అతి పెద్ద రాజకీయ కుట్ర చేస్తున్నారని, మాలలంటేనే కాంగ్రెస్ అంటేనే మాలలు, అనుకునే మమ్మల్ని, ఎస్సీ వర్గీకరణ పేరుతో తెలంగాణ లోని కాంగ్రెస్ ప్రభుత్వం, రేవంత్ రెడ్డి మోసం చేసారని మాల మహానాడు అండ్ రాక్స్, జాతీయ అధ్యక్షుడు డాక్టర్ ఆర్ ఎస్ రత్నాకర్ ఆగ్రహ వ్యక్తం చేశారు. బుధవారం కరీంనగర్ జిల్లా కేంద్రంలో విలేకరుల సమావేశం నిర్వహించి డాక్టర్ ఆర్ ఎస్ రత్నాకర్ మాట్లాడుతూ... కాంగ్రెస్ అంటేనే మాలలు అనుకునే మమ్మల్ని రేవంత్ రెడ్డి ప్రభుత్వం మోసం చేసినందుకు తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని అన్నారు. కనీసం ఏ విధమైనటువంటి శాస్త్రీయ డేటా లేకుండా 2011 గాలి లెక్కలు పట్టుకుని, అంత సడన్గా ఎస్సీ వర్గీ కరణ చేయవలసిన అవసరం ఏం వచ్చిందని ప్రశ్నించారు. దళితులకు రిజర్వేషన్ పేరుతో పడేసే ఎంగిలి మెతుకుల్లోనేనా వర్గీకరణ పేరుతో వాటాలు, సామాజిక న్యాయం ? మిగతా వాటికి అక్కర్లేదా? రేవంత్ రెడ్డి చంద్రబాబు అనుభవించే ముఖ్యమంత్రి పదవికి సామాజిక న్యాయం అక్కర్లేదా? అని ప్రశ్నల వర్షం కురిపించారు. అసలు ఈ ఎస్సీ వర్గీకరణను కాంపుల్ గా పంజాబ్, హర్యానాలో మొట్టమొదటిగా ఈ దేశంలో చేసింది కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వమే, బీజం కాంగ్రెస్ పార్టీ వేస్తే దీన్ని దేశం మొత్తం చేశాడు ప్రధాని మోడీ, నిజానికి ఎస్సీ రిజర్వేషన్ వల్ల వందలో నలుగురికే బెనిఫిట్ జరుగుతోంది. ఈ వందలో నలుగు రికి ఇచ్చే ఈ ఈ ఫలాలను దేశవ్యాప్తంగా ఎస్సీ లిస్టులో ఉన్న 1108 ఎస్సీ కులాలకు ఎలా పంచుతారు మోడీ? అలాగే ఈ నాలుగు సీట్లను తెలుగు రాష్ట్రాల్లో 59 ఎస్సీ కులాలకు చంద్రబాబు, రేవంత్ రెడ్డి ఎలాపంచుతారు? ఇది దళితుల ఐక్యతపై కుట్ర కాదా అని ప్రశ్నిం చారు. రేవంత్, చంద్రబాబు మాల సామాజిక వర్గంపై కుట్ర పన్ని అణిచివేస్తున్నారని సూచించారు. ఎస్సీ వర్గీకరణ చట్టాలు అయిపోయినవి కదా, ఇక చేసేదేముందని అనుకో కండి.. ప్రజల తలుచుకుంటే ఏ చట్టాలైన ప్రజాస్వామ్యంలో వెనక్కి తీసుకోవాల్సిందేనని అన్నారు. తెలుగు రాష్ట్రాల్లో అన్ని రాజకీయ పార్టీలు మాల సామాజిక వర్గాన్ని టార్గెట్ చేసి తొక్కేస్తుంటే మాల ప్రజా ప్రతినిధులు నోరు మెదపకపోవడం, ఘోరం అన్యాయం. చెంచా గిరికి అలవాటు పడ్డ మాల నాయకులు రాజకీయ పార్టీలకు విశ్వాసంగా ఉన్నారే తప్ప, జాతి పట్ల విశ్వాసంగా లేరన్న విషయాన్ని ప్రతి ఒక్కరు గమనించాలని వివరించారు. రిజర్వేషన్లు బెనిఫిట్ పొందిన మాల ఉద్యోగులరా... మాల జాతిని తొక్కేస్తున్నారని ఇకనైనా కళ్ళు తెరిచి. బయటకు రండి. మా ఈ పోరాటానికి మద్దతు ఇవ్వండి. తెలుగు రాష్ట్రాల్లో ఏనాడు ఎదుర్కొనటువంటి గడ్డు పరిస్థితిని మాల సామాజిక వర్గం ఈరోజు ఎదుర్కొంటూ ఉందని పూర్తిగా తెలుగు రాష్ట్రంలో మన కులం యొక్క ఉనికిని కోల్పోయామని శాంతియుత పోరాటానికి సిద్ధం కండి అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రభాకర్ రావు, బల్లెం లక్ష్మణ్, మిరియాల బాల శౌరీ, మిరియాల బొజ్జ శరత్, తీగల శ్రీనివాస్ రావు,నక్క శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# కేటీఆర్ తో సహా సీనియర్ నాయకులతో ఎంపీ రవిచంద్ర సమావేశం



**హైదరాబాద్ బ్యూరో, 15 అక్టోబర్ (కెరటం న్యూస్):** బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్,రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షులు కే.టీ.రామారావు, మాజీ ఉప ముఖ్యమంత్రి డాక్టర్ తాటికొండ రాజయ్య,మాజీ మంత్రులు గంగుల కమలాకర్,తలసాని శ్రీనివాస్ యాదవ్,తీగుళ్ల పద్మారావు గౌడ్ తదితర సీనియర్ నాయకులతో పాటు ముఖ్య కార్యకర్తలతో సమావేశమయ్యారు.జూబ్లీహిల్స్ అసెంబ్లీకి జరుగుతున్న ఉప ఎన్నిక నేపథ్యంలో తెలంగాణ భవన్ లో బుధవారం ఉదయం యూసఫ్ గూడ డివిజన్ కు సంబంధించి ప్రచారంలో నిమగ్నమైన నాయకులు, ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. క్లస్టర్, పోలింగ్ స్టేషన్ల ఇంఛార్జీలు పాల్గొన్న ఈ సమావేశానికి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ముఖ్య అతిథిగా హాజరై ఎన్నికల ప్రచారంలో ఏ విధంగా ముందుకు సాగాలన్న అంశంపై మార్గ నిర్దేశనం చేశారు.అలాగే, మాజీ మంత్రులు గంగుల కమలాకర్,తలసాని శ్రీనివాస్ యాదవ్,ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డిలు ప్రసంగించారు.ఆ తర్వాత ఎంపీ రవిచంద్ర, ఎమ్మెల్యేలు కాలేరు వెంకటేష్,పాడి కౌశిక్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు కోరుకంటి చందర్,పెద్ది సుదర్శన్ రెడ్డి, సీనియర్ నాయకులు కేతిరెడ్డి వాసుదేవ రెడ్డి,చిరుమళ్ల రాకేష్,శుభప్రద్ పటేల్,లక్ష్మణ్ రావు,వై.సతీష్ రెడ్డి,ఆశీస్ కుమార్ యాదవ్,గోసుల శ్రీనివాస్ యాదవ్ లు కార్యకర్తలతో సమావేశమై దిశానిర్దేశం చేశారు.ఈ సమావేశంలో పార్టీ సీనియర్ నాయకులు చల్లా హరిశంకర్,వాసాల వెంకటేష్, పర్వతం సతీష్,పవన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.అలాగే,తన నామినేషన్ దాఖలు చేయడానికి ముందు బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత కార్యకర్తలకు అభివాదం చేశారు.ఆ తర్వాత పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షులు కేటీఆర్ విలేకరులతో మాట్లాడారు.



# త్రివేణిలో చట్టాలపై న్యాయ అవగాహన సదస్సు





**ఖమ్మం ఎడ్యుకేషన్, 15 అక్టోబర్ (కెరటం న్యూస్):** త్రివేణి స్కూల్ లో అంతర్జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా నిన్న న్యాయ అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమమునకు ముఖ్య అతిధిగా హాజరైన జిల్లా నాయా అధికార సంస్థ ఖమ్మం సెక్రెటరీ కె.వి.చంద్రశేఖర్ రావు గారు మాట్లాడుతూ విద్యార్థుల చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని ఏదైనా న్యాయం సలహా నిమిత్తం టోల్ ఫ్రీ నెంబర్ 15100 కి ఫోన్ చేసి సమాచారం పొందవచ్చునని ఎవరికైనా ఆర్థిక స్తోమత లేని యెడల ఉచిత న్యాయవాదిని అందిస్తామని విద్యార్థులు ఫోన్లకు ఆకర్షితులు కావద్దని ప్రభుత్వ రంగ సంస్థలలో కానీ ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందే విధంగా మేము పనిచేస్తామని నిర్భయ చట్టం 2012 గురించి వివరించారు, విద్యార్థులు సరియైన క్రమశిక్షణలో పెరగాలని శ్రద్ధగా చదువుకొని తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని మైనర్లు బైకులు నడిపి ప్రమాదాలకు గురి కావద్దని అలాగే ర్యాగింగ్ కు పాల్పడవద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ పి.రాజేంద్రప్రసాద్, వైస్ ప్రిన్సిపల్ ఎండి.ముస్తాఫ, క్యాంపస్ ఇంచార్జ్ జి. వి. చార్లెస్, న్యాయవాది హరి, ఉపాధ్యాయునికి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.